TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

# ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 27 | సోమవరం, 10 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 27 | 10-08-2026 (MONDAY) | PAGES: 4 | RS : 5/-

### కుమురం భీమ్ ఆశయాల సాధనకు అందరూ

## ఐక్యంగా కృషి చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 9 : కుమురం భీమ్ ఆశయాల సాధనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క సూ చించారు. (ఆదివారం) అశ్వారావుపేటలో ప్రప ంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో మంత్రి సీత క్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మె ల్యే మెచ్చా నాగేశ్వరరావు, పాల్గొన్నారు. స్థానిక కూడలిలో కుమురం భీమ్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లా డారు. మన జాతి ఔన్నత్యాన్ని, జాతి కీర్తిని మన హక్కులను కాపాడినటువంటి మహనీయుడి విగ్రహావిష్కరణ చేయడం సంతోషకరమని తెలిపారు. మన చరిత్ర పోరాటాల చరిత్ర అని మంత్రి సీతక్క అభివర్ణించారు. అడవిలో మన పూర్వీకులు జీవనం మొదలుపెట్టిన నాటినుంచి చెట్టుతో, పుట్టతో, వానలతో, వరదలతో, జంతువులతో పోరాడుతూ ఇక్కడి దాకా వచ్చామని వివరించారు. మరి పోరాటాల చరిత్రలో కాకతీయులకు వ్యతిరేకంగా పోరాడిన సమ్మక్క- సారలమ్మ నుంచి బ్రిటిష్ కాలంలో పోరాడినటు వంటి కుమురం భీమ్ వరకు ఎంతో స్ఫూర్తి పొందామని చెప్పుకొచ్చారు. రాజ్యాంగంలో చూస్తే మనకు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి, ప్రత్యేక భూ హక్కులు, ప్రత్యేక ఉ ద్యోగ, ఉపాధి హక్కులు ఉన్నాయని ప్రస్తావించారు. ఆనాడు అంబేద్కర్, నెహ్రూ ఇద్దరు కలిసి మన జాతికి స్వయం ప్రతిపత్తి ఉ ండాలని 5వ షెడ్యూల్ ఏరియా ఏర్పాటు చేశారని వివరించారు.

### పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని

## పరామర్శించిన కేసీఆర్


- వరంగల్ జిల్లా నల్లబెల్లికి వెళ్లిన బీఆర్ఎస్ అధినేత
- పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేసీఆర్
- జోహార్ పెద్ది సుదర్శన్ రెడ్డి, జై కేసీఆర్ అంటూ కార్యకర్తల నినాదాలు



హైదరాబాద్ :ఇటీవల అకాల మరణం చెందిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి సాదాసీదా జీవితం గడిపారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లిలో జరిగిన పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదిన కార్యక్రమంలో కేసీఆర్ పాల్గొన్నారు. సుదర్శన్?రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని, కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. సుదర్శన్‌రెడ్డి ఉద్యమ ఘట్టాల ఫొటోలు చూస్తూ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పార్టీ పరంగా రూ. 2.5 కోట్ల చెక్కులను కుటుంబ సభ్యులకు అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. 40 నిమిషాల పాటు గడిపిన కేసీఆర్ : నల్లబెల్లిలోని పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసానికి చేరుకున్న కేసీఆర్, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం పెద్ది కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సుదర్శన్‌రెడ్డి ఇంట్లో 40 నిమిషాల పాటు గడిపిన కేసీఆర్, అనంతరం పెద్ది అభిమానులకు అభివాదం చేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు భారీగా హాజరయ్యారు. దీంతో నల్లబెల్లి గ్రామం జనసంద్రంగా మారింది. జోహార్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, జై కేసీఆర్ అంటూ కార్యకర్తల నినాదాలు చేశారు. కేసీఆర్‌కు గులాబీ శ్రేణులు స్వాగతం : ఎర్రవెల్లి నివాసం నుంచి భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన కేసీఆర్, రోడ్డు మార్గంలో హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్‌లో బీఆర్ఎస్ కార్యకర్త పోరెడ్డి వానకర్ రెడ్డి ఇంటి వద్ద టీ తాగడానికి ఆగారు. అనంతరం నల్లబెల్లి చేరుకున్నారు. పెద్ది కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌కు కేసీఆర్ తిరిగి వెళ్లిపోయారు. గత నెల 31న పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి : గత నెల 26న ఉదయం హనుమకొండలో పెద్ది సుదర్శన్?రెడ్డికి ఛాతీలో నొప్పి రావటంతో స్థానికంగా రోహిణి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు కార్డియాక్ అరెస్ట్‌గా గుర్తించారు. అక్కడ వైద్యులు ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. 5 రోజులు మృత్యువుతో పోరాడిన పెద్ది సుదర్శన్ రెడ్డి గత నెల 31న కన్నుమూశారు.

### తెలంగాణలో నక్సలిజం పూర్తిగా

## అంతమైంది



వరంగల్, ఆగస్టు 9 : పోలీసు శాఖలో మెరుగైన సంస్కరణలు తీసుకువస్తున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణలో మావోయిజం, నక్సలిజం పూర్తిగా అంతమైందని వ్యాఖ్యానించారు. కర్రెగుట్టల్లో, కొన్ని ప్రాంతాల్లో ఇంకా మావోయిస్టులు ఉ న్నారని పేర్కొన్నారు. ప్రధాన కేడర్ అంతా లొంగిపోయిందని తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వరంగల్ జిల్లాల్లో డీజీపీ (ఆదివారం) పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డారు. మావోయి స్టులతో ఇంట్రాక్ట్ అవుతాం. ములుగులో లొంగిపోయిన మావోయిస్టులతో రేపు ఇంట్రాక్ట్ అవుతా మని డీజీపీ చెప్పుకొ చ్చారు. మావోయిస్టు కుటుంబాలను ఆదుకునేందుకు తాము ప్రయత్నం చేస్తున్నామని తెలిపా రు. తన ఐపీఎస్ ప్రస్థానం వరంగల్ నుంచే ప్రారంభమైం దని.. కానీ ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు లేదని ప్రస్తావి ంచారు. గన్‌మెన్‌లను తగ్గించామని కొందరు రాజకీయం చేస్తున్నారని తెలిపారు. మావోయిస్టుల సమస్య తగ్గడంతో అన్ని రాష్ట్రాల్లో భద్రత తగ్గించామని వివరించారు. పూర్తి భద్రత తొలగి ంచకుండా తగ్గించామని డీజీపీ వెల్లడించారు. సెక్యూరిటీ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే భద్రత తగ్గించామని స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రధాన సమస్య మాదకద్రవ్యాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నివారణకు కొత్త వ్యూహాలు అమలు చేస్తామని చెప్పారు. అనుగుణంగా పోలీస్ వింగ్‌లో మార్పులు చేస్తున్నామని వివరి ంచారు. గ్రేహౌం డ్స్, కొన్ని ఇతర విభాగాలను మారుస్తామని అన్నారు. డిపార్ట్‌మెంట్ మొత్తాన్నే సంస్కరిస్తున్నా మని వెల్లడించారు. పోలీస్ స్టేషన్‌లో రొటీన్‌గా జరిగే పనులు జరుగుత యని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

## మీకోసం అసెంబ్లీలో కొట్లాడతాం.



సిద్దిపేట: నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థులకు అవార్డులు అందజేసి, వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ లాంటి మహనీయులు కల్పించిన రిజర్వేషన్ల వల్లే మనమంతా చదువుకుని ఉన్నత స్థానాల్లో ఉ న్నామని తెలిపారు. ఆ రిజర్వేషన్ల ఫలాలతో గౌరవంగా బతుకుతున్న మనం తిరిగి సమాజానికి ఏదో ఒకటి చేయాలనే బాధ్యతను పదేళ్ల క్రితమే గుర్తించి సిద్దిపేటలో మాదిగ సామాజిక వర్గం ఉద్యోగులంతా కలిసి 'న్యూస్' సొసైటీని స్థాపించడం అభినందనీయమని కొనియాడారు. నాకు సమాజం ఏం చేసింది అని అడిగేవాళ్లే ఎక్కువ ఉన్న ఈ రోజుల్లో, మేము సమాజానికి ఏం చేయగలం అని ఆలోచించి, ఉద్యోగులు తమ వేతనం నుంచి ప్రతినెలా వెయ్యి రూపాయలు పక్కనపెట్టి 10 లక్షల రూపాయల నిధిని ఏర్పాటు చేయడం గర్వకారణమని హరీశ్‌రావు అన్నారు. ఫీజులు కట్టలేని పేద విద్యార్థులకు అండగా నిలబడుతూ, ్రహాయం చేశానని తెలిపారు. ఇప్పుడు ఆ అబ్బాయికి ఏడాదికి 6 లక్షల జీతం వస్తోందని పేర్కొన్నారు. తన తొలి ఏడాదంతా సంపాదించిన 6 లక్షల రూపాయలను తీసుకొచ్చి తిరిగి పేద విద్యార్థుల కోసం ఖర్చు చేయమని నాకే ఇచ్చాడని అన్నారు. కష్టపడి పైకొచ్చిన ఆ అబ్బాయి ఆలోచనా విధానం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు.

### హిందూ సమాజమంటే కాంగ్రెస్, బీఆర్ఎస్

## పార్టీలకు భయం



హైదరాబాద్, ఆగస్టు 9: హిందూ సమాజమంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు భయమని కేంద్ర మంత్రి బండి సం జయ్ అన్నారు. ఆ రెండు పార్టీలు మైనారిటీ సంతుష్టీకరణ విధానాలను అవలంబిస్తున్నా యని పేర్కొన్నారు. బీజేపీ మైనారిటీ సంతు ష్టీకరణ విధానాలకు పూర్తి వ్యతిరేకమని స్పష్టం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్రను ఎందుకు పాఠ్యాంశాల్లో చేర్చలేదని ఆయన ప్రశ్నించారు. టిప్పు సుల్తాన్ దీపావళి నాడు ఆలయంలో వెయ్యి మంది మహిళలను, పిల్లలను కాల్చి చంపిన నీచుడని.. అటువంటి దుర్మార్గుడిని హీరోగా చిత్రీకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆయన విగ్రహాలు పెట్టడం కరెక్టేనా అని ప్రశ్నించారు. ఆదివారం బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడు తూ.. 'అయోధ్య రామాలయ నిర్మాణాన్ని కాం గ్రెస్ నేతలు ఎందుకు వ్యతిరేకించారు. వాస్త వాలు చెబితే కాంగ్రెస్‌కు కడుపు మంటగా ఉ ంది. బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించా రు సరే.. నిధులేవి?. హైదరాబాద్‌లో 3,400 ఆలయాలుంటే బోనాల ఉత్సవాలకు రూ. 20 కోట్లు విదిలిస్తారా?. రంజాన్ పండుగకు మాత్రం ఆయన ప్రశ్నించారు. టిప్పు సుల్తాన్ దీపావళి ూ. 33 కోట్లు విడుదల చేస్తారా?. బోనాల ఉత్సవాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదు' అని అన్నారు.

### నాగార్జునసాగర్‌లో వరుణ యాగం..

## హాజరుకానున్న సీఎం రేవంత్



హైదరాబాద్, ఆగస్టు 9 : నాగార్జునసాగర్‌లో నిర్వహించే వరుణ యాగంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. సాగర్ విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌ స్ ప్రాంగణంలో ఈ యాగం నిర్వహించనున్నారు. (సోమవారం) మధ్యాహ్నం 3 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో సీఎం బయలుదేరనున్నారు. 2.45 గంటలకు నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం చేరుకోనున్నారు. అక్కడి నుంచి విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో జరిగే యాగం వద్దకు రేవంత్‌రెడ్డి చేరుకోనున్నారు. యాగం ముగిసిన అనంతరం 4 గంటలకు హైదరాబాద్‌కు ముఖ్యమంత్రి బయలుదేరనున్నారు. 108 మంది రుత్వికులతో, 11 హోమగుండాలతో విజయ్ విహార్‌లో వరుణ యాగం నిర్వహించనున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో వరుణయాగం జరిపిస్తారు. కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని సంకల్పించనున్నారు.

## వరంగల్ జిల్లా నల్లబెల్లికి వెళ్లిన బీఆర్ఎస్ అధినేత

### -రూ.2 లక్షల కరెన్సీ నోట్లతో కావడి అలంకరణ-

న్యూ ఢిల్లీ :ఉత్తర భారతదేశంలో ప్రసిద్ధ కావడి యాత్ర వైభవంగా సాగుతోంది. ఈ యాత్రను భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తు న్నారు. అయితే, ఈ ఏడాది జరుగుతున్న యాత్రలో, కరెన్సీ నోట్లతో అలంకరించిన ఒక కావడి ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది. సాధారణంగా కావడి యాత్ర కోసం పూలు, రంగురంగుల దీపాలు, ధార్మిక చిహ్నాలతో కావడిని అలంకరిస్తూ ఉ ంటారు. అయితే ఈసారి రూ. 10 నుంచి రూ. 500 విలువ కలిగిన కరెన్సీ నోట్లతో అమర్చి అందంగా అలంకరించారు. అంతేకాదు, దీన్ని తయారు చేయడం కోసం ఏకంగా రూ. 2.70లక్షల విలువైన నోట్లను ఉపయోగించారంట. హరిద్వార్ నుంచి గంగాజలాన్ని తీసుకొని బయలుదేరిన సుమారు 10 మంది భక్తుల బృందం,


### తెలంగాణలో ముగియనున్న

## 'సర్' ప్రక్రియ




హైదరాబాద్, ఆగస్టు 9 : తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ ముగియను ంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,38,26,448 మం ది ఓటర్లు ఉన్నారు. ఇప్పటివరకు 2,64, 30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ చేశారు. డిజిటలైజేషన్‌లో హైదరాబాద్ 58.58 శాతంతో చివరి స్థానంలో ఉంది. మేడ్చల్--మల్కాజిగిరి 63.82 శాతం, రంగారెడ్డి 64.91 శాతం నమోదయ్యాయి. అత్యధిక డిజిటలైజేషన్‌లో యాదాద్రి భువనగిరి 94.30 శాతంతో తొలి స్థానంలో ఉంది. మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేశారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్‌లో 89.45 శాతం, జగిత్యాలలో 89.60 శాతం పూర్తి అయింది. రెండుసార్లు గడువు పొడిగించిన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పెరగలేదు.

# జవహర్‌నగర్‌లో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ :** జవహర్‌నగర్‌లో యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ మూసివేతకు పోరాటం ఉద్ధృతం

**- ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం..**

**- సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ :** జవహర్‌నగర్ రాంకీ డంపింగ్ యార్డ్‌ను శాశ్వతంగా మూసివేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతూ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ నాయకులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కమిటీ చైర్మన్ షేక్ షావలి ఆధ్వర్యంలో ఆదివారం శామీర్‌పేటలోని ఎంపీ నివాసంలో కలిసి నాలుగు మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. డంపింగ్ యార్డ్ కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, వాయు కాలుష్యం, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యార్డ్‌ను శాస్త్రీయ పద్ధతిలో మూసివేయడంతో పాటు బాధిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్య సేవలు, స్వచ్ఛమైన మంచినీరు అందించాలని కోరారు. గతంలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రజా ఉద్యమం, దాని ఫలితంగా చేపట్టిన క్యాపింగ్ పనులు, ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలను కూడా ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యంతో ముడిపడిన ఈ సమస్యపై రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందిస్తూ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కమిటీ నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన దృష్టికి తీసుకొచ్చే ప్రతి అంశాన్ని పరిశీలిస్తానని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, కార్మిక, మహిళా సంఘాలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగష్టు 15న వైకల్య ధ్రువీకరణ పొందిన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలి

**- తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియాతో పాటు కొత్త సర్టిఫికెట్లు ఉన్న వికలాంగులకు మంజూరు చేయాలి**

**- ఆదాయ పరిమితి, షరతులు లేకుండా పెన్షన్లు ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం**

**- రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి డిమాండ్**



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్,ఆగస్టు 9:** తెలంగాణ ప్రభుత్వం ఆగష్టు 15న కొత్తగా మంజూరు చేస్తున్న చేయూత పెన్షన్లలో వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందిన వికలాంగులందరికీ పెన్షన్లు ఇవ్వాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇవ్వాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం 2023 డిసెంబర్‌లో చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తే 24.85 లక్షల మంది, 2026 మే నెలలో స్వీకరిస్తే 10.22 లక్షల మంది అప్లై చేసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ మూడోసారి ఆగష్టు 15న కొత్త దరఖాస్తులు స్వీకరించాలని చూడటం సరైంది కాదని, దీనివల్ల మీసేవ కేంద్రాలకు లాభం చేకూరడం తప్ప లబ్ధిదారులకు ఎలాంటి ఉపయోగం ఉండదని పేర్కొన్నారు. పాత దరఖాస్తులనే పరిగణనలోకి తీసుకుని పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 32 నెలల కాలంలో 21 రకాల వైకల్యం ఉన్న వేలాది మందికి కొత్తగా సర్టిఫికెట్లు జారీ చేశారని తెలిపారు. అయితే కేవలం తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులకు మాత్రమే కొత్త పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించడం మిగతా వికలాంగులను మోసం చేయడమేనని మండిపడ్డారు. పెన్షన్ల మంజూరు కోసం జూన్ 10న సెర్ప్ కార్యాలయం ముందు, జులై 20న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. చేయూత లబ్ధిదారులకు ఆదాయ పరిమితి నిబంధనలు విధించకుండా, ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వికలాంగులందరికీ పెన్షన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇంద్రన్న కాలనీలో ఘనంగా ఆషాఢ బోనాలు

**- భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు.. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ**



**ఆదాబ్ సైబరాబాద్, నిజాంపేట్ :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ఇంద్రన్న కాలనీలో ఆషాఢ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. దీంతో ఇంద్రన్న కాలనీ అంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల పండుగను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.


**- జై మహంకాళి.. జై బోనాలు!**

ఈ కార్యక్రమంలో ఇంద్రన్న కాలనీ అధ్యక్షుడు పాలభిందెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రంగనాయక్, కమిటీ సభ్యులు శ్రీరామ్ రెడ్డి, పి. మల్లేష్, కరుణాకర్ రెడ్డి, గట్టయ్య, నర్సింహా, నాగేష్, కొండలు, మహేష్, వెంకట్ రెడ్డి, కె. మల్లయ్య, శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల వేడుకల్లో భక్తిశ్రద్ధలు

**- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష**





**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి :** జిల్లాలో బోనాల పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వివిధ ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలను ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.
జవహర్‌నగర్ దేవేందర్‌నగర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మల్లారెడ్డి పేర్కొన్నారు.
ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ఆలయాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. బోనాలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. చర్లపల్లి డివిజన్‌లో బొంతు శ్రీదేవి యాదవ్ పెద్ద చర్లపల్లి దుర్గమ్మ, చిన్న చర్లపల్లి మహంకాళి, బీఎన్ రెడ్డినగర్ కట్ట మైసమ్మ, మింట్ కాలనీ పిడుగు మైసమ్మ, ఈసీనగర్ పోచమ్మ, ఐజీ కాలనీ ఎల్లమ్మ పోచమ్మ, లక్ష్మీనగర్ మహంకాళి తదితర ఆలయాలను సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు.
ఈ కార్యక్రమాల్లో ఆయా ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలతో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థన





**- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**- ఘనంగా సాయిబాబా కాలనీ, రాం నగర్ కాలనీ బోనాల ఉత్సవాలు**

**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 09:** షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కాలనీ, రాం నగర్ కాలనీలలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుతూ, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రైతులకు మంచి పంటలు పండాలని, వ్యాపారాలు అభివృద్ధి చెంది వ్యాపారులకు మంచి జరగాలని, కష్టజీవులు, కార్మికులు సంతోషంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులు, స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జి.టి వసంత శ్రీనివాస్, పిన్నమోని గోపాల్, వాణి పాండురంగారెడ్డి, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు నంద కిషోర్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, చీపిరి రవి యాదవ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, రాజేందర్ సింగ్, చంద్రశేఖర్ రెడ్డి, రవీందర్, అభిలాష్, బాలు యాదవ్, రాము నాయక్, వినోద్, సంతోష్, రాందాస్, శివ తదితరులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'వికసిత్ భారత్ -2047'

**- పార్లమెంట్‌లో ఎంఎస్ఎంఈ అభివృద్ధి సవరణ బిల్లుకు ఆమోదం**

**- చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి మరింత బలమైన చట్టపరమైన వ్యవస్థ**



**ఆదాబ్ సైబరాబాద్, న్యూఢిల్లీ :** దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగం అభివృద్ధికి మరింత ఊతమిచ్చే మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ (అమెండ్‌మెంట్) బిల్లు--2026కు పార్లమెంట్ ఆమోదం లభించింది. ఆగస్టు 3న రాజ్యసభ ఆమోదించిన ఈ బిల్లును ఆగస్టు 7న లోక్‌సభ కూడా ఆమోదించింది. 2006లో అమల్లోకి వచ్చిన ఎంఎస్ఎంఈడి చట్టానికి 20 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ వ్యవస్థలు, మారుతున్న వ్యాపార వాతావరణానికి అనుగుణంగా చట్టంలో పలు కీలక మార్పులు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావించే ఎంఎస్ఎంఈ రంగంలో ప్రస్తుతం 9.16 కోట్ల సంస్థలు ఉద్యం పోర్టల్‌లో నమోదు కాగా, ఈ రంగం 40 కోట్లకు పైగా ప్రజలకు ఉపాధి కల్పిస్తోంది.

**- ఉద్యం రిజిస్ట్రేషన్‌కు చట్టబద్ధ గుర్తింపు**

ఎంఎస్ఎంఈల వర్గీకరణలో ప్లాంట్, యంత్రసామగ్రిపై పెట్టుబడి, వార్షిక టర్నోవర్ అనే రెండు ప్రమాణాలను చట్టంలో పొందుపరిచారు. అలాగే ఉద్యం రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను డిజిటల్, ఉచిత, స్వచ్ఛంద రిజిస్ట్రేషన్ వేదికగా శాశ్వతం చేయనున్నారు.

**- ఆలస్య చెల్లింపుల సమస్యలకు పరిష్కారం**

చిన్న, సూక్ష్మ సంస్థలకు ఎదురవుతున్న ఆలస్య చెల్లింపుల సమస్యను పరిష్కరించేందుకు ఆన్‌లైన్ డిస్ప్యూట్ రిజల్యూషన్ విధానాన్ని తీసుకురానున్నారు. వివాదాల పరిష్కారానికి నిర్దిష్ట కాల పరిమితులను కూడా విధించారు. మధ్యవర్తిత్వ ప్రక్రియను మొదటి హాజరు తేదీ నుంచి 90 రోజుల్లో పూర్తి చేయాలి. మధ్యవర్తిత్వం విఫలమైతే 30 రోజుల్లో కేసును మధ్యవర్తిత్వానికి పంపాలి. అనంతరం వాదనలు పూర్తైన తేదీ నుంచి 90 రోజుల్లో అవార్డు ఇవ్వాల్సి ఉంటుంది. కోర్టులో డిక్రీ, అవార్డు లేదా ఉత్తర్వును రద్దు చేయాలన్న దరఖాస్తు ఆరు నెలలకు పైగా పెండింగ్‌లో ఉంటే, సంబంధిత సూక్ష్మ, చిన్న సంస్థకు అవార్డు మొత్తంలో కనీసం 50 శాతం చెల్లించేలా కోర్టులు ఆదేశించాల్సి ఉంటుంది.

**- బకాయిల వసూళ్లకు మరింత బలం**

ఫెసిలిటేషన్ కౌన్సిల్ లేదా మధ్యవర్తిత్వ సేవా సంస్థ ద్వారా కుదిరిన పరిష్కార ఒప్పందం, అలాగే ఆర్బిట్రల్ అవార్డును భూమి శిస్తు బకాయిలుగా పరిగణించి జిల్లా కలెక్టర్, డిప్యూటీ కమిషనర్ లేదా సంబంధిత అధికారుల ద్వారా వసూలు చేసుకునే అవకాశం కల్పించారు.

**- ఎంఎస్ఎంఈలకు వేగంగా చెల్లింపులు**

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ఎంఎస్ఎంఈల నుంచి వస్తువులు, సేవలు కొనుగోలు చేసినప్పుడు వాటి ఇన్వాయిస్‌ల సెటిల్‌మెంట్‌ను ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ (టిఆర్ఈడిఎస్) ప్లాట్‌ఫామ్ ద్వారా నిర్వహించేలా నిబంధనలు తీసుకొచ్చారు. ఎంఎస్ఎంఈలకు తక్షణ నగదు లభ్యత, సమయానుకూల చెల్లింపులు అందించడంలో టిఆర్ఈడిఎస్ కీలక వేదికగా మారింది. టిఆర్ఈడిఎస్ ద్వారా ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ విలువ 2022--23లో రూ.40 వేల కోట్ల నుంచి 2025--26లో రూ.3.47 లక్షల కోట్లకు పెరిగింది.

**- రాష్ట్రాలకు మరిన్ని ఎంఎస్ఈఎఫ్సిలు ఏర్పాటు చేసే అవకాశం**

చిన్న, సూక్ష్మ సంస్థలకు రావాల్సిన చెల్లింపులపై వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి కంటే ఎక్కువ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్టంలో వెసులుబాటు కల్పించారు. కౌన్సిళ్ల నిర్మాణం, విధివిధానాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు మరిన్ని అధికారాలు ఇచ్చారు.

**- నేరపూరిత శిక్షలకు బదులు సివిల్ పెనాల్టీలు**

ఎంఎస్ఎంఈ రంగంలో వ్యాపార నిర్వహణను సులభతరం చేసేందుకు పలు నిబంధనలను డీక్రిమినలైజ్ చేశారు. గతంలో రిజిస్ట్రేషన్ వివరాలు సమర్పించకపోవడం లేదా సమాచారం ఇవ్వకపోవడం వంటి అంశాలకు నేరపూరిత చర్యలు, జరిమానాలు ఉండేవి. తాజా సవరణల ప్రకారం తప్పు సమాచారం అందించినప్పుడు మొదటిసారి హెచ్చరిక, రెండోసారి మరియు తదుపరి సందర్భాల్లో జరిమానా విధించే విధానాన్ని తీసుకొచ్చారు. అలాగే కొనుగోలుదారులు తమ వార్షిక ఖాతాల్లో ఎంఎస్ఎంఈలకు చెల్లించాల్సిన బకాయిలు, వడ్డీ వివరాలను వెల్లడించకపోతే మొదట హెచ్చరిక, రెండోసారి పెనాల్టీ, మూడోసారి నుంచి జరిమానా విధించేలా నిబంధనలు మార్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ సవరణలు 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయని తెలిపింది. ఎంఎస్ఎంఈ రంగాన్ని మరింత అధికారిక వ్యవస్థలోకి తీసుకురావడం, సంస్థలు విస్తరించేందుకు అవకాశం కల్పించడం, వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం, ఉపాధి ఆధారిత ఆర్థిక వృద్ధికి ఊతమివ్వడం ఈ సవరణల ప్రధాన లక్ష్యాలుగా పేర్కొంది.



TGTEL/26/A4985
ADAAB CYBERABAD

# షాద్ నగర్ సాయిబాబా కాలనీలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

**– పోచమ్మ తల్లి దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం**

**– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగునూరు బసవేశ్వర్**

**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 09:**రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మున్సిపాలిటీ ఆరవ వార్డు పరిధిలోని సాయిబాబా కాలనీలో సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జె.శ్రీనివాసులు, కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి రాజేశ్వర్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 8 గంటలకు పోచమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా అభిషేకము పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ మరియు మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బసవేశ్వర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ లు రాజు నాయక్, శివ ఎస్ పి, కోప్పునూరి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యురాలు లతా శ్రీశైలం గౌడ్, సభ్యుడు సయ్యద్ ఖాదీర్ , సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ అలీ ఖాన్ , సాదిక్, అనిల్ కుమార్ , జయప్రకాష్, రాయికల్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, బుచ్చయ్య, శ్రీధర్ రెడ్డి , కుమారస్వామి గౌడ్, రమేష్, సీతారాం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




బిజెపి అధ్యక్షులు అందే బాబయ్య పూజ కార్యక్రమమునకు హాజరై పోచమ్మ తల్లి పూజలు నిర్వహించారు, అలాగే సాయిబాబా అధ్యక్షులు జె. శ్రీనివాసులు, కార్యదర్శి కిరణ్, అధికారి రాజేశ్వర్, కమిటీ సలహాదారుడు తినపాక ప్రభాకర్, కమిటీ సమన్వయకర్త డాక్టర్ వెంకన్న బాబు, మహాదేవన్ అయ్యగారు, మల్లారెడ్డి, బెన్నూరి చంద్రయ్య, మంగ శంకర్ , సిద్ధార్థ , చంద్రశేఖర్ రెడ్డి, శ్రీను, అనిల్, పురుషోత్తం రెడ్డి, మాధవరెడ్డి , క్రాంతి కుమార్, రవికుమార్, కృష్ణారెడ్డి, శ్రీరాములు గౌడ్, బాలస్వామి, శ్రీశైలం, రమణారెడ్డి, కోర్టు మాధవరెడ్డి, బ్యాంకు వెంకటయ్య, వెంకటేష్, రామకృష్ణ యాదవ్ , రాజేశ్వర్ , వెంకట్ రెడ్డి, కాలనీ పెద్దలు యువకులు మహిళలు మొదలగున వారు పాల్గొన్నారు. తదనంతరం సాయంత్రం నాలుగున్నర గంటలకు సాయిబాబా కాలనీలో బోనాలు ఇంటింటికి బయలుదేరి, బోనాల ఊరేగింపు ఉత్సవములో పోతురాజులతో అంగరంగ వైభవంగా నృత్యాలు చేస్తూ, డప్పుల డాన్సులతో ఆటపాటల , సయ్యాటతో కాలనీ ఒక పండగ వాతావరణం నెలకొంది. ఈ పండగ వాతావరణంలో కాలనీ పెద్దలు , యువకులు, మహిళలు నృత్యాలు చేస్తూ, ఆన్లైన్ లోని వీధుల గుండా ఆటపాటలతో ముందుకు సాగుతూ బోనాలను అమ్మవారి గుడి దగ్గరికి తీసుకువెళ్లారు. గుడి దగ్గర

# తాడ్వాయి మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**– రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు**

**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కొమరం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించిన ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తేదీ:09.08.2026 ఆదివారం తాడ్వాయి మండల కేంద్రంలో తుడం దెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి సత్కరించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి , తాడ్వాయి మాజీ సర్పంచ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య సునీల్



దొర ,తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకిడి నర్సింహా స్వామి కొమరం భీమ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ కొమరం భీం ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని మన హక్కుల గురించి తెలుసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారులు సిద్దబోయిన స్వామి , సురేందర్ , మండల సర్పంచ్ లు పీరీల భారతి వెంకన్న , గడ్డం నాగభూషణం , కొరగట్ల సృజన– వెంకన్న , మొగిలిపల్లి రవీందర్ , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్ , ఇర్ప వెంకటేష్ , యాప కళ మోహనరావు , వట్టం తిరుపతి , బడే రజిత రాంబాబు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తి రామస్వామి , తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాయం కోటి , విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి , గ్రామ కమిటీ అధ్యక్షులు బంగారు అజయ్ , మహేష్ , ఉదయ్ , బాలాజీ , తదితరులు పాల్గొన్నారు.

# కాల్వపల్లి గ్రామంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**– గ్రామ సర్పంచ్ అధ్యక్షన కోరగట్ల సృజన వెంకన్న ఆధ్వర్యంలో బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో “జల్.. జంగల్.. జమీన్” నినాదాలు**

**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని వెంటనే అమలు చేయాలని 1/70 చట్టాన్ని వెంటనే అమలు చేయాలని షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ హక్కుల కాపాడుకోవాలి రాజ్యాంగశీలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో నిబంధనలు అమలు చేయాలని రాజ్యాంగశీలో 342 నిబంధన ప్రకారం ఆర్టికల్ 19 (ఇ) ఏజెన్సీ సర్టిఫికెట్స్ ఇవ్వాలి అన్ని రెవిన్యూ అధికారులు వెంటనే ఇవ్వాలి పురస్కరించుకొని తాడ్వాయి మండలంలో కాల్వపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాలను స్మరించుకున్నారు. “జల్.. జంగల్.. జమీన్” నినాదాలతో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, జల్--అడవి--భూమిపై హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆదివాసీ సమాజ అభ్యున్నతికి యువత ఐక్యంగా ముందుకు సాగాలని, ఆదివాసీ నాయకులు పోరాట స్ఫూర్తిని నేటి తరానికి



అందించాలని ఈ సందర్భంగా కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట అధ్యక్షుడు కొప్పుల రవి ఆశ్రమ పాఠశాల ప్రినిపాల్ ఈసం నర్సయ్య ఉప సర్పంచ్ సిద్ధ బోయిన కార్తిక్ ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను తుడుశీదెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల జగన్ కుడుముల రంజిత్ సగలం లవకుమార్ విగ్రహ ప్రతిష్టాత్మక కమిటీ అధ్యక్షుడు కొప్పుల శ్యామ్ కుడుముల రాజు వార్డు మెంబర్ లు కోరగట్ల సాయికిరణ్ సిద్ధబోయిన సాయికిరణ్ కొప్పుల కార్తిక్ కళ్యాణి కళా బృందం మధు గ్రామ పెద్దలు బడే సతీష్ కుడుముల రమేష్ కొప్పుల కృష్ణారావు సిద్ధబోయిన శ్రీనివాస్ వెంకయ్య మహిళా సంఘాలు కొప్పుల లక్ష్మీ సిద్ధ బోయిన సారాలక్ష్మి నీలమ్మ సుజాత శంకరమ్మ లు తదితరులు పాల్గొన్నవారు

# ఎయిర్ ఇండియా విమానం ఘటన పై కేంద్రం సీరియస్

**– పైలట్లకు సైకోయాక్టివ్ సబ్‌స్టాన్స్ పరీక్షలు**

**– ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తుకు ఆదేశాలు**

**– 300 అడుగుల మేర ఒక్కసారిగా కిందికి దూసుకెళ్లిన ఎయిర్ ఇండియా విమానం**

**– ఫుకెట్--ఢిల్లీ విమానంలో పలువురు ప్రయాణికులు, సిబ్బందికి గాయాలు**




**ఆదాబ్ సైబరాబాద్, న్యూ ఢిల్లీ:** ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న ఎయిర్ ఇండియా విమానం గాల్లో ఉండగా ఒక్కసారిగా సుమారు 300 అడుగుల మేర కిందికి దిగిపోయింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు, క్యాబిన్ సిబ్బంది గాయపడినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ ఘటన ఆగస్టు 4న చోటుచేసుకుంది.

ఎయిర్ ఇండియాకు చెందిన ఏ320 విమానం ఫుకెట్ నుంచి ఢిల్లీకి ప్రయాణిస్తుండగా ఈ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. విమానం ఒక్కసారిగా ఎత్తు కోల్పోయిన అనంతరం తిరిగి నియంత్రణలోకి వచ్చి సురక్షితంగా ఢిల్లీలో ల్యాండ్ అయింది.

**– 137 మంది ప్రయాణికులు.. 8 మంది సిబ్బంది**

ఘటన జరిగిన సమయంలో విమానంలో ముగ్గురు శిశువులతో సహా మొత్తం 137 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు పైలట్లు, ఆరుగురు క్యాబిన్ సిబ్బందితో కలిపి మొత్తం 8 మంది సిబ్బంది ఉన్నారు. విమానం అకస్మాత్తుగా కిందికి దిగడంతో కొందరు ప్రయాణికులు, క్యాబిన్ సిబ్బందికి గాయాలైనట్లు అధికారులు తెలిపారు.

**– పైలట్లకు సైకోయాక్టివ్ సబ్‌స్టాన్స్ పరీక్షలు**

ఇలాంటి తీవ్రమైన విమాన ఘటనల సమయంలో అనుసరించే ప్రామాణిక విధానాల్లో భాగంగా ఇద్దరు పైలట్లకు సైకోయాక్టివ్ సబ్‌స్టాన్స్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కమాండ్ పైలట్‌కు నిర్వహించిన స్క్రీనింగ్‌లో మరిన్ని పరీక్షలు అవసరమని తేలింది. దీంతో సంబంధిత నమూనాలను తదుపరి విశ్లేషణ కోసం ప్రయోగశాలకు పంపించారు. తుది నివేదిక ఇంకా రావాల్సి ఉంది.

**– ఇద్దరు పైలట్లను విధుల నుంచి తప్పించిన డీజీసీఏ**

ఈ ఘటనను ‘సీరియస్ ఇన్సిడెంట్’గా వర్గీకరించారు. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేపట్టింది. విచారణ పూర్తయ్యే వరకు, నిర్ణీత ప్రక్రియ ముగిసేంతవరకు ఇద్దరు విమాన సిబ్బందిని విధుల నుంచి తప్పించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తెలిపింది. దర్యాప్తు ఫలితాలు, నిర్ధారణ పరీక్షల తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

విమానయాన భద్రతలో అత్యున్నత ప్రమాణాలను కొనసాగించేందుకు ప్రతి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిబంధనలు అ లాగే నిర్దేశిత విధానాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మరియు వీరు నాయక్



**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :**ఖమ్మం గిరిజన భవన్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఫిరంగి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ, గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో చేరేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

గిరిజన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. గిరిజన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గిరిజన పండుగలు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు గిరిజనుల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత హక్కుల పరిరక్షణ, గిరిజనుల అభివృద్ధికి అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని కోరారు. అన్ని గిరిజన తెగలను సమన్వయం చేసుకుంటూ, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, బంజారా నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన చల్లా కృష్ణ



**– దశదిన కార్యక్రమానికి రూ.5,000 ఆర్థిక సహాయం**

**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం/దానవాయిగూడెం :**పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59వ డివిజన్ దానవాయిగూడెం కాలనీకి చెందిన పసలాది అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంబూరు దయాకర్‌రెడ్డి సలహా మేరకు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం టౌన్ జనరల్ సెక్రటరీ చల్లా కృష్ణ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్నారు. దశదిన కార్యక్రమానికి తమ వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతురాలి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని, అవసరమైన సమయంలో తమ సహాయ సహకారాలు అందిస్తామని చల్లా కృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ సభ్యులు మరియు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో ( రైతు సహకార సొసైటీ ) చైర్మన్ ఆదివాసీ మహిళకే ఇవ్వాలి

**– సమ్మక్క పూజారి సిద్దబోయిన లక్ష్మన్ రావు డిమాండ్**



**ఆదాబ్ సైబరాబాద్ ములుగు:**ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం ప్రాథమిక రైతు సహకార సొసైటీ చైర్మన్ మొత్తం డైరెక్టర్ లు ఆదివాసీ మహిళలకే ఇవ్వాలి అని మేడారం సమ్మక్క పూజారి, ఆదివాసీ జాతీయ నాయకుడు సిద్దబోయిన లక్ష్మన్‌రావు డిమాండ్ చేశారు ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఉండే మండలంలో ఆదివాసీ జనాభా 70 శాతం ఉన్నారు అని అందులో మహిళలకు అవకాశం ఇవ్వాలి అని మేడారం ప్రాంతంలో పంటలు ఎక్కువ పండుతున్నాయి అని వ్యవసాయం గురించి తెలియని దొంగలకు పదవులు ఇస్తే పంట రుణాలు ఇవ్వరు అని యూరియా బస్తాలు వేరే రాష్ట్రాలకు అమ్ముకొని మండలం రైతులకు అన్యాయం చేస్తారు అని అప్పుడు ఎన్నికలలో ప్రభావితం చేస్తారు అని అన్నారు

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ హాజరు అయ్యారు మేడారం మ్యూజియం లో మరియు ఐటీడీఏ ఏటూరునాగారంలలో రెండు చోట్ల జరిగిన కార్యక్రమంలలో హాజరు అయి కొమరం భీమ్ కు ఘనంగా నివాళులార్పిం చారు అనంతరం చెర్ప రవీందర్ మాట్లాడుతూ ఐటీడీఏలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రిజర్వేషన్ ఇచ్చింది, అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ,ఆహార భద్రత చట్టం తెచ్చింది మన ప్రభుత్వముమే అని,ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆదివాసీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది అని ఆదివాసీల అభివృద్ధికి



ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు

TGTEL/26/A4985

ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD



# ఏటూరునాగారంలో హోరెత్తిన ఆదివాసీ గర్జన

- ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా వై జంక్షన్ నుంచి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ
- కొమురం భీమ్‌కు ఘన నివాళులు సంప్రదాయ నృత్యాలతో మార్మోగిన ఏటూరునాగారం



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఆదివాసీ ఐక్యత, ఆత్మగౌరవం వెల్లివిరిసింది. ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, విద్యార్థులు, గిరిజన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఏటూరునాగారం జనసంద్రంగా మారింది. ప్రధాన రహదారులు ఆదివాసీ నినాదాలతో మార్మోగాయి. వైజంక్షన్ నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన గిరిజనులు, యువత, మహిళలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు సంబంధించిన నినాదాలతో ర్యాలీ సాగింది. ర్యాలీ అనంతరం కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు జెండా ఆవిష్కరించి ఆదివాసీ సమాజం ఐక్యతను చాటారు. అనంతరం గిరిజన భవన్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించారు.సంప్రదాయ నృత్యాలతో అదరగొట్టిన గిరిజనులు

వేడుకల్లో సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న గిరిజనులు చేసిన ఆదివాసీ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆశ్రమ పాఠశాలలు, పాఠశాలల విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాటంఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం కేవలం వేడుకలకు పరిమితం కాకుండా ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, జల్--జంగల్--జమీన్ పరిరక్షణకు పునరంకితమయ్యే రోజుగా నిలవాలని అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో రాజ్యాంగ హక్కులు, చట్టపరమైన రక్షణలు సమర్థవంతంగా అమలు కావాలని, ఆదివాసీల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాలను కోరారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, భాష, జీవన విధానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. "ఆదివాసీ ఐక్యతే మన బలం హక్కుల పరిరక్షణే మన లక్ష్యం" అనే సందేశంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఆదివాసీల భారీ భాగస్వామ్యంతో ఏటూరునాగారంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.

# మోమిన్‌పేట్ పోలీసులపై ఆరోపణల్లో వాస్తవం లేదు

- మేకల శ్రీనివాస్ పై ఆరు కేసులు ఉన్నాయి
- భూ వివాదంలో చట్ట ప్రకారమే చర్యలు జరిగాయి
- మీడియాకు వివరాలు వెల్లడించిన డీఎస్పీ అంజయ్య



వికారాబాద్ డీఎస్పీ అంజయ్య
మోమిన్ పేట్ ఎస్సై భరత్ భూషణ్

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా:** మోమిన్‌పేట్ పోలీసులపై శనివారం కొంతమంది నాయకులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని వికారాబాద్ డీఎస్పీ అంజయ్య స్పష్టం చేశారు. భూ వివాదానికి సంబంధించిన కేసులో మేకల శ్రీనివాస్‌ను చట్ట ప్రకారమే రిమాండ్‌కు తరలించామని తెలుపుతూ, పోలీసులు అకారణంగా కొట్టారన్నది, చంపుతామని బెదిరించారన్న ఆరోపణలు అవాస్తవమని ఖండించారు. మోమిన్‌పేట్ ఎస్సై భరత్ భూషణ్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆదివారం డీఎస్పీ అంజయ్య మీడియా సమావేశం నిర్వహించి పోలీస్ శాఖ తరఫున వివరణ ఇచ్చారు.

### ● భూ వివాదంలోనే రిమాండ్

మోమిన్‌పేట్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్‌ను ఆగస్టు 6న భూ వివాదానికి సంబంధించిన కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. మరుసటి రోజే ఆయన బెయిల్‌పై విడుదలయ్యారని చెప్పారు. పోలీసులు శ్రీనివాస్‌ను అకారణంగా కొట్టారని, తీవ్రంగా ఇబ్బందులకు గురిచేశారని, చంపేస్తామని బెదిరించారని పలువురు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. పోలీసులపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. సంబంధిత భూములు 1997లోనే శ్రీనివాస్ కుటుంబ సభ్యుని నుండి ఇతరులకు సేల్ డీడ్ జరిగినట్లు, అనంతరం వారినుండి 2018లో మరో వ్యక్తికి సేల్‌డీడ్ జరిగినట్లు డీఎస్పీ వివరించారు. ప్రస్తుత భూయజమానులను శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ భూములకు సంబంధించి చాలా కాలంగా వివాదం కొనసాగుతోందన్నారు.

### ● భూ వివాదాలకు కులాన్ని జోడించడం సరికాదు

భూ సమస్యలను కుల కోణంలోకి తీసుకెళ్లడం సరికాదని డీఎస్పీ అంజయ్య అన్నారు. తాను కూడా దళితుడినేనని, ఒక దళిత డీఎస్పీగా ఈ విషయాన్ని చెబుతున్నానని పేర్కొన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకుని భూ వివాదాల్లో జోక్యం చేసుకోవడం వల్ల భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీల భూములను కొనుగోలు చేసేందుకు కూడా ఇతరులు వెనుకడుగు వేసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. భూ సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

### ● శ్రీనివాస్ పై ఆరు కేసులు

మేకల శ్రీనివాస్‌పై మోమిన్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఇప్పటివరకు ఆరు కేసులు నమోదై ఉన్నాయని డీఎస్పీ తెలిపారు. భూ వివాదాలకు సంబంధించి గతంలోనూ పలుమార్లు సమస్యలు తలెత్తినట్లు చెప్పారు. పోలీసులు గతంలో హెచ్చరించినప్పటికీ భూ వివాదాల్లో జోక్యం చేసుకోవడం కొనసాగించారని, ప్రస్తుత కేసులోనూ చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే ఆగస్టు 6న రిమాండ్ చేసినట్లు స్పష్టం చేశారు.

### ● ఆరోపణలకు ముందు ఆధారాలు పరిశీలించాలి

పోలీసులపై ఆరోపణలు చేసే ముందు సంబంధిత కేసు వివరాలు, గతంలో నమోదైన కేసులు, భూమికి సంబంధించిన పత్రాలు, పోలీసుల వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించాలని డీఎస్పీ సూచించారు. మేకల శ్రీనివాస్ వ్యవహారంలో మోమిన్‌పేట్ పోలీసులు చట్టానికి లోబడి, నిబంధనల ప్రకారమే వ్యవహరించారని డీఎస్పీ అంజయ్య స్పష్టం చేశారు.

# నడుము చుట్టుకొలత అధికంగా ఉండే మహిళలకు

## గుండె పోటు ప్రమాదం ఎక్కువ అధ్యయనంలో వెల్లడి



ఊబకాయం గుండె సంబంధిత అనేక సమస్యలకు కారణమవుతుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. అయితే శరీరంలో కొవ్వు ఏ ప్రాంతంలో ఎక్కువగా పేరుకు పోతుందన్న విషయం కూడా గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని తాజా అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా నడుము, తుంటి చుట్టుకొలత ఎక్కువగా ఉన్న మహిళల్లో గుండెపోటు వచ్చే ప్రమాదం అధికంగా ఉండే అవకాశాలు ఉంటాయని పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయనం కోసం ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్‌కు చెందిన 4,79,610 మంది ఆరోగ్య సమాచారాన్ని పరిశీలించారు. అధ్యయనం ప్రారంభంలో వారి వయస్సు 40 నుంచి 69 సంవత్సరాల మధ్య ఉండగా, సగటు వయస్సు 56 సంవత్సరాలుగా ఉంది. పాల్గొన్నవారిలో ఎక్కువ మంది అధిక బరువుతో ఉన్నప్పటికీ, అప్పటివరకు వారికి గుండె జబ్బుల చరిత్ర లేదు. సగటున ఏడేళ్ల పాటు వారిని పరిశీలించగా, ఈ కాలంలో 5,710 మంది గుండెపోటుకు గురైనట్లు గుర్తించారు.

**నడుము చుట్టుకొలత ఎక్కువగా ఉంటే..**

నడుము చుట్టుకొలత అసాధారణంగా ఎక్కువగా ఉన్న మహిళల్లో గుండెపోటు ప్రమాదం మరింత ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనంలో తేలింది. అలాగే నడుము-తుంటి నిష్పత్తి ఎక్కువగా ఉన్న మహిళలు కూడా అధిక ప్రమాదంలో ఉన్నట్లు గుర్తించారు. పురుషుల్లోనూ పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయే యాపిల్ షేప్ శరీరాకృతి కనిపించినప్పటికీ, ఇదే తరహా శరీరాకృతి ఉన్న మహిళలతో పోలిస్తే గుండెపోటు ప్రమాదం మహిళల్లో ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఊబకాయం గుండె జబ్బులకు ఒక ముఖ్యమైన ప్రమాద కారకమన్న విషయం ఇప్పటికే తెలిసిందే. అయితే శరీరంలోని వివిధ భాగాల్లో కొవ్వు పేరుకుపోయే విధానం గుండె ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని ఈ అధ్యయనం మరింత స్పష్టంగా చూపించింది. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే కొవ్వు ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంటుందని పరిశోధకులు చెప్పారు. ఊబకాయం అంటే శరీరంలో అవసరానికి మించి కొవ్వు పేరుకుపోయే పరిస్థితి. అధిక బరువు, ఊబకాయం వల్ల గుండె జబ్బులతోపాటు మధుమేహం, కీళ్ల సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం కూడా పెరుగుతుందది. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే అంతర్గత కొవ్వు శరీరంలో వాపు వంటి ప్రక్రియలను ప్రేరేపించి, మధుమేహం, కరోనరీ ఆర్టరీ వ్యాధి వంటి సమస్యల ప్రమాదాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.

**తెల్ల బియ్యం వద్దు..**

బరువును నియంత్రించుకోవాలనుకునేవారు శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్లకు బదులుగా సంపూర్ణ ధాన్యాలను ఎంచుకోవడం మంచిది. బజ్రా, రాగి, మొక్కజొన్న, జొన్న వంటి సంపూర్ణ ధాన్యాలను ఆహారంలో తరచూ చేర్చుకోవచ్చు. తెల్ల బియ్యానికి బదులుగా ఎరుపు, నలుపు లేదా బ్రౌన్ రైస్‌ను ఎంచుకోవచ్చు. వీటిని అల్పాహారంలో గంజి రూపంలో కూడా తీసుకోవచ్చు. ధాన్యాల మాదిరిగానే పొట్టు తొలగించని సంపూర్ణ పప్పుధాన్యాలు కూడా ఆరోగ్యకరమైన ఎంపికగా ఉన్నాయి. రాజ్మా, శనగ పప్పు వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవచ్చు. వీటిని కూరలుగా వండుకోవడంతోపాటు మొలకల రూపంలో లేదా సూపులలో కూడా తీసుకోవచ్చు. బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారు రెడ్ మీట్‌కు బదులుగా కొవ్వు తక్కువగా ఉండే ప్రొటీన్ వనరులను ఎంచుకోవాలి. చికెన్, సాల్మన్ వంటి ఆహారాలను తీసుకోవచ్చు. ప్రతి భోజనంలో తగినంత ప్రొటీన్ ఉండేలా చూసుకోవడం బరువు నియంత్రణలో ఉపయోగకరంగా ఉంటుంది. ట్రాన్స్ ఫ్యాట్స్‌కు దూరంగా ఉండటం కూడా చాలా ముఖ్యం. ఫాస్ట్‌ఫుడ్, ఇన్‌స్టంట్ ఫుడ్, డీప్ ఫ్రైడ్ జంక్ ఫుడ్, కుకీలు, బర్గర్లు, నూడుల్స్, కొన్ని పాస్తా వంటి ప్రాసెస్డ్ ఆహారాల్లో ట్రాన్స్ ఫ్యాట్స్ ఉండే అవకాశం ఉంటుంది. వీటిని తరచూ తీసుకోవడం ఊబకాయం, ఇతర ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది.

**చక్కెర వాడకాన్ని తగ్గించాలి..**

చక్కెర వినియోగాన్ని కూడా పరిమితం చేయాలి. రోజువారీ మొత్తం కేలరీల్లో చక్కెర వాటా 10 శాతానికి మించకుండా చూసు కోవాలి. అంతకంటే 5 శాతం లోపులో ఉంచితే మరింత మంచిది. మనం తీసుకునే అనేక ఆహారాల్లో సహజంగా ఉండే చక్కెరతోపాటు అదనంగా చేర్చిన చక్కెర కూడా ఉంటుంది. కనుక ఆహారాన్ని ఎంచుకునేటప్పుడు చక్కెర పరిమాణంపై కూడా శ్రద్ధ పెట్టడం అవసరం. అయితే ఈ అధ్యయనం పరిశీలనాత్మకమైనదే తప్ప నియంత్రిత ప్రయోగం కాదు. అంటే శరీర బరువు లేదా కొవ్వు ఏ ప్రాంతంలో పేరుకుపోవడం వల్ల నేరుగా గుండెపోటు వస్తుందని ఈ అధ్యయనం నిర్ధారించలేదు. మరో పరిమితి ఏంటంటే.. అధ్యయనంలో పాల్గొన్నవారంతా తెల్ల జాతికి చెందినవారు. ఇతర జాతులు లేదా భిన్నమైన జనాభాలో ఫలితాలు వేరుగా ఉండే అవకాశం ఉంటుందని పరిశోధకులు పేర్కొన్నారు. అందువల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి శరీర బరువుతోపాటు నడుము చుట్టుకొలతను కూడా గమనించడం, సమ తుల్యమైన ఆహారం తీసుకోవడం, ప్రాసెస్డ్ ఫుడ్స్, ట్రాన్స్ ఫ్యాట్స్, అధిక చక్కెరను తగ్గించడం వంటి జీవనశైలి మార్పులు చేయడం ముఖ్యమని నిపుణులు తెలియజేస్తున్నారు.

### మన శరీరంలో అసలు విటమిన్ బి12 ఏం చేస్తుంది

# దీంతో కలిగే లాభాలేమిటి



విటమిన్ బి12 శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఒకటి. ఇది విటమిన్ బి కాంప్లెక్స్‌లో భాగం. ప్రపంచవ్యాప్తంగా సాధారణంగా కనిపించే పోషకాహార లోపాల్లో విటమిన్ బి12 లోపం కూడా ఒకటిగా ఉంది. మన నరాలు, ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉండటానికి ఇది ఎంతో అవసరం. శరీరంలోని అనేక ముఖ్యమైన విధుల్లో విటమిన్ బి12 కీలక పాత్ర పోషిస్తుండటంతో, దీని లోపం ఏర్పడితే వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలను నిర్వహించడంలో విటమిన్ బి12 సహాయపడుతుంది. కార్బొహైడ్రేట్లను శరీరం ఉపయోగించుకోగలిగే గ్లూకోజ్‌గా మార్చే ప్రక్రియలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో తరచూ అలసట కనిపించడానికి ఇది కూడా ఒక కారణంగా పేర్కొంటారు. అయితే శక్తి కోసం ప్రాసెస్డ్ ఎనర్జీ డ్రింక్స్‌పై ఆధారపడటం కంటే, సహజ ఆహార వనరుల ద్వారా విటమిన్ బి12 పొందడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మానసిక ఆరోగ్యానికి కూడా విటమిన్ బి12 ఉపయోగకరంగా ఉంటుంది. విటమిన్ డి మాదిరిగానే ఇది కూడా డిప్రెషన్ నిర్వహణలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొంటున్నారు. విటమిన్ బి12 లోపం ఉన్నప్పుడు చిరాకు, అలసట, నిరాశ, ఆందోళన లేదా నర్వస్‌నెస్ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**గుండె ఆరోగ్యానికి..**

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలోనూ విటమిన్ బి12 ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రక్తంలో హోమోసిస్టీన్ స్థాయిలు అధికంగా ఉండటం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి గుండె సంబంధిత సమస్యల ప్రమాదం పెరుగుతుంది. విటమిన్ బి12 హోమోసిస్టీన్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడు తుంది. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే కొలెస్ట్రాల్, రక్తపోటును నియంత్రించడంలో, ధమనుల్లో ప్లాక్ పేరు కుపోకుండా నిరోధించడంలో కూడా ఇది సహాయపడుతుంది. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా విటమిన్ బి12 అవసరం. శరీరంలో జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి ఇది సహాయపడుతుంది. అలాగే మంచి జీర్ణాశయ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడం, హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించడం ద్వారా జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మం, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి కూడా విటమిన్ బి12 ఉపయోగపడుతుంది. కణాల పునరుత్పత్తిలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. చర్మంపై ఎర్రదనం, మచ్చలు, మొటిమలు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు, గోళ్లు సులభంగా విరిగిపోకుండా బలంగా ఉండేందుకు కూడా ఇది తోడ్పడుతుంది. గర్భిణీలకు..గర్భధారణ సమయంలో విటమిన్ బి12కి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. శరీరంలోని డీఎన్ఏ తయారీలో ఇది అవసరమైన పోషకం. శిశువు ఎదుగుదల, అభివృద్ధిలో డీఎన్ఏ కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా ఫోలేట్‌తో కలిసి పనిచేయడం ద్వారా శిశువులో కొన్ని జన్యుపరమైన లోపాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా అవసరం. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా రక్త హీనతను నివారించడంలో ఇది సహాయపడుతుంది. రక్తహీనత వల్ల బలహీనత, అలసట వంటి సమస్యలు కనిపిస్తాయి. అందువల్ల శరీరానికి తగినంత బి12 అందడం రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడంలో ముఖ్యమైందిగా పేర్కొంటున్నారు.

**క్యాన్సర్లను తగ్గించేందుకు..**

కొన్ని అధ్యయనాల ప్రకారం ఫోలేట్‌తో కలిపి విటమిన్ బి12 సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ప్రోస్టేట్, పెద్దపేగు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల విషయంలో దీని ప్రయోజనాలపై అధ్యయనాలు ఉన్నట్లు తెలిపారు. అయితే దీనిని క్యాన్సర్‌కు నిర్ధారిత నివారణగా పరిగణించకూడదు. మెదడు, జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం వంటి కాగ్నిటివ్ ఫంక్షన్లను మెరుగ్గా ఉంచడంలో విటమిన్ బి12 పాత్ర ఉంటుంది. దీని లోపం అల్జీమర్స్, డిమెన్షియా వంటి నాడీ సంబంధిత క్షీణత సమస్యలతో సంబంధం కలిగి ఉంటుంది. వయసు పెరిగే కొద్దీ ఇటువంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో తగినంత బి12 తీసుకోవడం సహాయపడుతుంది.

**నిద్రలేమి సమస్య ఉంటే..**

నిద్ర విధానాన్ని క్రమబద్ధీకరించడంలోనూ విటమిన్ బి12 పాత్ర ఉంటుంది. శరీరంలో నిద్రకు సంబంధించిన హార్మోన్ మెలటోనిన్ ఉత్పత్తిలో ఇది సహాయపడుతుంది. విటమిన్ బి12 లోపం నిద్రలేమితో సంబంధం కలిగి ఉంటుంది. నిద్ర-మేల్కొనే సమయాల చక్రంలో సమస్యలు ఉన్నవారిలో బి12ను ఉపయోగించే సందర్భాలు ఉంటాయి. నాడీ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండటానికి విటమిన్ బి12 అత్యంత ముఖ్యమైన పోషకాల్లో ఒకటి. సయనోకోబాలమిన్ అని కూడా పిలిచే విటమిన్ బి12, కేంద్ర నాడీ వ్యవస్థలో ముఖ్యమైన భాగమైన మైలిన్ ఏర్పాటుకు అవసరం. మైలిన్ తయారీ సక్రమంగా జరగకపోతే నాడీ సంబంధిత నష్టం కలిగే అవకాశం ఉంటుంది. తల్లుల్లో విటమిన్ బి12 లోపం ఉంటే పాలిచ్చే శిశువులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంటుంది. తీవ్రమైన లోపం ఉన్న సందర్భాల్లో శిశువుల్లో కొన్ని నాడీ సంబంధిత సమస్యలు, మెదడు అభివృద్ధికి సంబంధించిన సమస్యలు, చూపు సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే విటమిన్ బి12 లోపంతో కూడిన కొన్ని రకాల రక్తహీనత ఉన్నవారిలో జ్ఞాప కశక్తి, కాగ్నిటివ్ ఫంక్షన్ తగ్గడం, డిమెన్షియా వంటి సమస్యల ప్రమాదం పెరుగుతుంది.

లోపం ఉంటే..విటమిన్ బి12ను శరీరం సరిగా గ్రహించలేకపోవడం వల్ల కూడా లోపం ఏర్పడుతుంది. స్వల్ప స్థాయి లోపం కూడా రక్తహీనత, అలసట, నిరాశ వంటి లక్షణాలకు దారితీస్తుంది. శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, చర్మం, జుట్టు వంటి అనేక అంశాలపై ప్రభావం చూపే ముఖ్యమైన విటమిన్‌గా బి12ను వైద్యులు పేర్కొం టున్నారు. రోజుకు సుమారు 3 మైక్రోగ్రాము ల విటమిన్ బి12 శరీరానికి అవసరమవుతుందని చెబుతున్నారు. సముద్ర ఆహారాల్లో విటమిన్ బి12 అధికంగా లభిస్తుంది. లాబ్ స్టర్, గుల్లలు, పీతలు, రొయ్యలు, మస్సెల్స్ వంటి వాటితోపాటు సాల్మన్, మాకెరెల్, హెర్రింగ్, సార్డిన్స్, ట్రౌట్ వంటి చేపల్లో కూడా బి12 సమృద్ధిగా ఉంటుంది. ఫోలిక్ యాసిడ్ కూడా బి విటమిన్ల సమూహంలో ముఖ్యమైన పోషకం. ఫోలిక్ యాసిడ్ లోపం పెద్దల్లో రక్తహీనత, నాడీ సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. గర్భధారణ సమ యంలో లోపం ఉంటే శిశువుల్లో న్యూరల్ ట్యూబ్ లోపాల ప్రమాదం పెరుగుతుంది. తగినంత పోషకాలు అందని కారణంగా జనాభాలో కొంతమందిలో ఫోలిక్ యాసిడ్ లోపం కనిపిస్తుంది. గర్భిణీలకు విటమిన్ బి12 అవసరం కూడా ఎక్కువగా ఉంటుంది. విటమిన్ బి12 లోపాన్ని నివారించడానికి సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం తీసు కోవడం ముఖ్యం. అలసట, చిరాకు, నిరాశ, బలహీనత వంటి లక్షణాలు నిరంతరం కనిపిస్తే స్వయంగా సప్లిమెంట్లను తీసు కోవడం కంటే వైద్య నిపుణులను సంప్రదించి అవసరమైతే రక్త పరీక్షలు చేయిం చుకోవడం మంచిది.

## తలనొప్పిగా ఉన్నప్పుడు టీ లేదా కాఫీ తాగడం మంచిదేనా

ప్రస్తుత కాలంలో తలనొప్పి చాలా సాధారణ సమస్యగా మారింది. ఒత్తిడి, సరైన నిద్ర లేకపోవడం, శరీరంలో నీరు తగ్గడం, మొబైల్ లేదా కంప్యూటర్‌ను ఎక్కువసేపు చూడటం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం వంటి అనేక కారణాల వల్ల తలనొప్పి రావచ్చు. ఇలాంటి సమయంలో చాలామంది వెంటనే ఒక కప్పు టీ లేదా కాఫీ తాగుతుంటారు. అయితే అది నిజంగా తలనొప్పిని తగ్గిస్తుందా ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..ఆరోగ్య నిపుణుల ప్రకారం.. టీ, కాఫీలో ఉండే కెఫిన్ కొందరిలో తలనొప్పి లేదా మైగ్రేన్ నుంచి తాత్కాలికంగా ఉపశమనం కలిగించవచ్చు. అందుకే కొన్ని తలనొప్పి నివారణ మందుల్లో కూడా కెఫిన్‌ను ఉపయోగిస్తారు. అయితే కెఫిన్ ప్రభావం ప్రతి ఒక్కరిలో ఒకేలా ఉండదు. మితంగా తీసుకుంటే కొందరికి నొప్పి తగ్గవచ్చు. కానీ రోజూ ఎక్కువ మోతాదులో కెఫిన్ తీసుకునే వారిలో తలనొప్పి వచ్చే అవకాశం కూడా ఉంటుంది.అలాగే, రోజూ టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉన్నవారు ఒక్కసారిగా కెఫిన్ తీసుకోవడం పూర్తిగా ఆపేస్తే కూడా తలనొప్పి రావచ్చు.


దీనిని కెఫిన్ ఉపసంహరణ వల్ల వచ్చే తలనొప్పిగా చెబుతారు. కెఫిన్ తీసు కున్న తర్వాత మీ తలనొప్పి మరింత పెరుగుతున్నట్లు అనిపిస్తే, దాని పరిమాణాన్ని తగ్గించడం మంచిది. సమస్య తరచూ వస్తుంటే వైద్యులను సంప్రదించాలి.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# 17 ఏళ్లకే రూ.3.5 కోట్ల స్కాలర్‌షిప్ అమెరికాలో ఫ్రీగా చదువుకునే ఛాన్స్ కొట్టేసిన తమిళనాడు విద్యార్థి

**అమెరికా:** అమెరికాలో చదువుకోవాలనేది ఇండియాలోని లక్షల మంది డ్రీమ్. అక్కడి యూనివర్సిటీల్లో అడ్మిషన్ దొరకడమే కష్టం. ఒకవేళ దొరికినా బోలెడంత డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. చాలా కుటుంబాలకు ఇది భారం. అలాంటిది తమిళనాడుకు చెందిన 17 ఏళ్ల ఒక విద్యార్థి అమెరికాలోని టాప్ యూనివర్సిటీల్లో ఒకటైన బ్రౌన్ యూనివర్సిటీలో చదువుకునే ఛాన్స్ కొట్టేశాడు. అది కూడా రూ.3.55 కోట్ల స్కాలర్‌షిప్‌తో. అంటే.. నాలుగేళ్ల చదువు పూర్తి ఉచితం. ఈ ఘనత సాధించింది తమిళనాడులోని ఈరోడ్‌కు చెందిన ప్రణవ్ ఇలాంగో అనే 17 ఏళ్ల విద్యార్థి.

ప్రణవ్‌కు చాలాకాలంగా విదేశాల్లో.. అందులోనూ అమెరికాలోని ప్రముఖ యూనివ ర్సిటల్లో చదువుకోవాలనే కోరిక ఉండేది. దీనికి అనుగుణంగా అతడు 13 ఏళ్ల వయసు నుంచే అక్కడి యూనవర్సిటీల్లో అడ్మిషన్లు,





స్కాలర్‌షిప్‌ల ప్రక్రియ గురించి తెలుసుకున్నాడు. ఇదే సమయంలో తన అకడమిక్, టెక్నికల్ స్కిల్స్ కూడా పెంచుకున్నాడు. దీనిలో భాగంగా డెక్స్‌టెరిటీ గ్లోబల్ నేషనల్ స్కాలర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో చేరాడు. తన నైపుణ్యాన్ని పెంచుకున్నాడు. మ్యాథమెటిక్స్, పబ్లిక్ హెల్త్‌ను కలపాలన్న తన ఆలోచనకు అనుగుణంగా చదువుకున్నాడు. ఇదే అంశంలో అతడు అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో ప్రతిభ కనిబరిచాడు. రూ.3.55 కోట్ల స్కాలర్‌షిప్ గెలుచుకున్నాడు. 8 ప్రైవేటు యూనివర్సిటీలతో కలిపి ఐవీ లీగ్ యూనివర్సిటీ పేరిట చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రణవ్ ఈ స్కాలర్‌షిప్‌నకు ఎంపి దీని ప్రకారం ప్రణవ్ నాలుగేళ్లపాటు బ్రౌన్ యూనివర్సిటీలో అండర్‌గ్రాడ్యుయేషన్ కోర్స్ చేసేందుకు అనుమతి, సహకారం లభిస్తుంది. ఈ రూ.3.55 కోట్లను యూనివర్సిటీలో చదువుకు, అక్కడ ఉండటానికి, ఇతర ఖర్చులకు కేటాయిస్తారు.

అంటే ట్యూషన్ ఫీజుతో పాటు, నివాస ఖర్చుల కింద నాలుగేళ్లపాటు ఈ మొత్తాన్ని అందిస్తారు.

దీంతో అతడు అక్కడ ఎలాంటి ఖర్చూ లేకుండా చదువు కోవచ్చు.

# లష్కరే తోయిబా సీనియర్ కమాండర్ అనుమానాస్పద మృతి

పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన సీనియర్ కమాండర్ ఖారీ సయీద్ అబ్దుల్ అజీజ్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. లష్కరేకు చెందిన ముసుగు సంస్థ జమాత్ ఉద్ దవాలో ఇతడు కీలక పాత్ర పోషిస్తున్నాడు. ప్రార్థనామందిరం ప్రవేశ ద్వారం వద్ద అతడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఆ తర్వాత కోలుకో లేదు. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగానా, లేదా విషప్రయోగం కారణంగా మరణించాడా అనేది కచ్చితంగా తెలియరాలేదు. అబ్దుల్ అజీజ్ జమ్మూకశ్మీర్‌లో ప్రవేశించే ఉగ్రవాదులకు సేఫ్ హౌసలు, ఆర్థిక సాయం, తప్పుడు పత్రాలు సమకూర్చడం వంటివి చేస్తుంటాడు. నీలమ్ వ్యాలీ, ముజఫరాబాద్ మీదుగా ఉగ్రవాదులను పంపుతుంటాడు. ఎన్‌కౌంటర్లలో మరణించిన ఉగ్రవాదుల కుటుంబాలకు ఆర్థిక సాయం సమకూర్చడం కూడా ఇతడి బాధ్యత. ఇటీవల లష్కరేకు చెందిన సభ్యుడు రిజ్వాన్ హనీఫ్ ఓ వీడియో విడుదల చేశాడు. తమ సంస్థకు చెందిన 30 మంది సభ్యులను గురు



తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు ఆరోపించాడు. వీరంతా గత నాలుగేళ్లలో పాక్, పీవోకేలో మరణించినట్లు పేర్కొన్నాడు. ఇటు వంటి హత్యలు జరుగుతున్నట్లు లష్కరే బహి రంగంగా అంగీకరించడం ఇదే

# పీజీ హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థిని మెడకు వైరు చుట్టి సెక్యూరిటీ గార్డు అత్యాచారం

**గాంధీనగర్:** ఒక విద్యార్థిని పీజీ వసతి గృహంలో నివసిస్తున్నది. రాత్రి వేళ వాకింగ్ కోసం టెర్రస్‌పైకి ఆమె వెళ్లింది. అక్కడ ఉన్న సెక్యూరిటీ గార్డు ఆ యువతి మెడకు వైరు బిగించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అక్కడి నుంచి పారిపోయిన ఆ నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక యువతి ఇంటీరియర్ డిజైనింగ్ చదువుతున్నది. ఆనంద్‌నగర్ ప్రాంతంలోని పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహంలో ఆమె నివసి స్తున్నది. కాగా, ఆగస్ట్ 8న డిన్నర్ తర్వాత వాకింగ్ కోసం రాత్రి 10 గంటల సమ యంలో హాస్టల్ బిల్డింగ్ టెర్రస్‌పైకి ఆ యువ తి వెళ్లింది. అక్కడ సెక్యూరిటీ గార్డు ఉ ఒడ టంతో కిందకు వచ్చేందుకు ఆమె ప్రయత్ని ఒచింది. అయితే సెక్యూరిటీ గార్డు ఆ మహిళ మెడకు వైరు చుట్టి బంధించాడు. ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. గాయాలతో ఉన్న ఆ యువతిని గుర్తించి





ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే స్పందిం చారు. పీజీ హాస్టల్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. అక్కడ సెక్యూ రిటీ గార్డుగా పనిచేస్తున్న ధరమ్ సింగ్‌ను నిం దితుడిగా గుర్తించారు. శనివారం రాత్రంగా వెతికిన పోలీసులు చివరకు ఆదివారం ఉదయం అతడ్ని అరెస్ట్ చేశారు. నిందితుడు ధరమ్ సింగ్ ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాకు చెందిన వ్యక్తిని అని పోలీస్ అధికారి తెలిపారు. కొద్ది రోజుల కిందటే ఆ పీజీ హాస్టల్‌లో సెక్యూరిటీ గార్డుగా అతడు చేరినట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి

# జేపీఎస్‌సీ పరీక్ష రద్దుకు సిద్ధం కీలక డిమాండ్లపై

## సానుకూలం విద్యార్థులు చర్చకు రావాలన్న సీఎం

జార్ఖండ్‌లో జేపీఎస్‌సీ-జేఎస్ఎస్‌సీ పరీక్షలు రద్దు చేయాలంటూ విద్యార్థులు చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఇటీవల ఈ అంశంపై ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి విద్యార్థులతో చర్చిస్తామంటూ ప్రభుత్వం ప్రకటించింది. ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ పాల్గొన్నారు. విద్యార్థుల ఆందోళనపై మాట్లాడారు. "జేపీఎస్‌సీ-జేఎస్ఎస్‌సీ పరీక్షల అంశంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. పేపర్ లీకేజీ అంశంలో అవకతవకలకు పాల్పడిన నింది తుల్ని గుర్తించాం. వారికి కఠిన శిక్షలు పడతాయి. జార్ఖండ్‌కు చెందిన అన్ని వర్గాల ప్రజలు, యువత ఆందోళనల్ని మేం పరిగణనలోకి తీసుకుంటాం. బల ప్రయోగం చేయడం, సైన్యాన్ని, బుల్లెట్లు వాడటంకంటే చర్చల ద్వారా పరిష్కారం సాధ్యమవుతుందని మేం నమ్ముతాం. " అని హేమంత్ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో విద్యార్థుల ఉద్యమాన్ని రాజకీయ పార్టీలు ప్రభావితం చేస్తున్నా



యని ఆయన విమర్శించారు. విద్యార్థులు తమ హక్కులు సాధించుకునేందుకు రాజకీయ జోక్యాన్ని నివారించాలని, రాజకీయ పార్టీలు విద్యార్థుల్ని తప్పుదోవపట్టిస్తాయని ఆయన సూచించారు. ఈ పేపర్ లీకేజీలకు సంబంధించి ప్రధానంగా విద్యార్థులు డిమాండ్ చేస్తున్న కీలక విషయం.. ఇటీవల నిర్వహించిన పరీక్షను పూర్తిగా రద్దు చేయడం. రెండోది వీటిపై సీబీఐ విచారణ జరిపించడం. వీటిలో పరీక్షల రద్దుకు ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, సీబీఐ విచారణకే ప్రభుత్వం అంగీకరించడం లేదు. మరోవైపు.. సీఎం మాటల్ని నమ్మి, ప్రభుత్వంతో విద్యార్థులు మళ్లీ చర్చలు జరపాలని జార్ఖండ్ గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ కోరారు. సీఎం హామీపై విశ్వాసం ఉంచాలని ఆయన సూచించారు. విద్యార్థుల భవిష్యత్ విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల ఆందోళన 16వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో విద్యార్థులతో మరోసారి చర్చలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐకి ఆహ్వానం వ్యతిరేకిస్తూ 450 మంది విద్యార్థుల సంతకాలు

**హైదరాబాద్:** హైదరాబాద్ లోని ప్రముఖ నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవం అంశంపై వివాదం మొదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్‌ను యూనివర్సిటీ ఆహ్వానించింది. అయితే, సీజేఐని ఆహ్వానించడాన్ని ఇక్కడి విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. ఈ మేరకు యూనివర్సిటీ వీసీకి 450 మంది విద్యార్థులు లేఖ కూడా రాశారు. హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవం ఇటీవల జరగాల్సి ఉంది. 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న లా విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేసే స్నాతకోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడానికి యూనివర్సిటీ ఏర్పాట్లు చేసింది.

దీనికి సీజేఐ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా యూనివర్సిటీ వర్గాలు గత నెలలో ఆహ్వానించాయి. అయితే, స్నాతకోత్సవానికి ఆయనను ఆహ్వానించడాన్ని యూనివర్సిటీకి




చెందిన అత్యధిక మంది విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. దీనికి కారణం గత నెలలో జరిగిన పరిణామాలు. జూలై 20న సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో విద్యార్థులు నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళన సందర్భంగా అనేక మంది విద్యార్థులు గాయపడ్డారు. వాటికి సంబంధించి సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. ఈ కేసుల విషయంలో సీజేఐ వ్యవహరించిన తీరును నల్సార్ విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. విద్యార్థుల తరఫు వాదనల్ని సీజేఐ సరిగ్గా పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ఆయనను ఆహ్వానించకూడదని నల్సార్ విద్యార్థులు నిర్ణయించారు. ఆయన చేతుల మీదుగా డిగ్రీ పట్టాలు తీసుకోవడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. ఈ అంశంపై 450 మంది విద్యార్థులు.. తమ సంతకాలతో యూనివర్సిటీ వీసీకి లేఖ రాశారు. స్నాతకోత్సవానికి సీజేఐని ఆహ్వానించాలన్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని వారు లేఖలో కోరారు. ఆయన రావడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. వీసీ సహా అధికారులతో ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధమన్నారు. వీరి లేఖ కారణంగానే ఈ కార్యక్రమం వాయిదా పడినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో సీజేఐని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తే ఆందోళనలు, ఘర్షణ తలెత్తే అవకాశం కూడా ఉందని సమాచారం. అయితే, స్నాతకోత్సవానికి సంబంధించిన డేట్ ఇంకా ఖరారు కాలేదనే మరో ప్రచారం కూడా జరుగుతోంది. ఇక, ఈ అంశంపై ఇప్పటివరకు నల్సార్ యూనివర్సిటీ అధికారికంగా స్పందించలేదు.

# నేను ప్రధానిగా ఉన్నంతకాలం పాలస్తీనా దేశంగా ఉండదు

## ట్రంప్ ప్రతిపాదన తిరస్కరించిన నెతన్యాహు



తాను ప్రధానిగా ఉన్నంతకాలం పాలస్తీనా దేశంగా ఉండబోదని స్పష్టం చేశారు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు. ఈ అంశంలో ట్రంప్ ప్రతిపాదనను కూడా నెతన్యాహు తిరస్కరించారు. ఇది ట్రంప్‌నకు పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పాలి. గాజాపై ఇజ్రాయెల్ చాలాకాలంగా దాడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 15 అంశాల ప్రణాళికతో ఒక రోడ్ మ్యాప్ ప్రకటించారు. హమాస్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలన్నది వాటిలో ఒకటి. ఈ ప్రణాళికకు పాలస్తీనాతోపాటు, ఇతర గల్ఫ్ దేశాలు అంగీకరించాయి. ఇదే సమయంలో హమాస్ సంస్థ కూడా సానుకూలంగా స్పందించింది. అయితే, ఇజ్రాయెల్ తమ డిమాండ్లకు అంగీకరించాలని హమాస్ కోరింది. కానీ, ఈ ప్రతిపాదనను ఇజ్రాయెల్ పీఎం వ్యతిరేకించారు. ట్రంప్ ప్రతిపాదనకు అంగీకరించేది లేదన్నారు. తాను ప్రధానిగా ఉన్నంతకాలం పాలస్తీనాను ఒక దేశంగా గుర్తించబోమన్నారు. గాజాలో లేదా వెస్ట్‌బ్యాంక్‌లో ఎక్కడా పాలస్తీనా దేశాన్ని అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ట్రంప్ ప్రతిపాదనల్లో పాలస్తీనా దేశం ఏర్పాటు కూడా ఒకటి. అయితే, దీన్ని నెతన్యాహు వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు.. ట్రంప్ ప్రతిపాదనను నెతన్యాహు వ్యతిరేకించడాన్ని 8 దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. యూఏఈ, ఖతార్, జోర్డాన్, ఇండోనేసియా, పాకిస్తాన్, తుర్కియే, సౌదీ అరేబియా, ఈజిప్టులు నెతన్యాహు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. గాజాలో ఇంకా ఎంతకాలం ఇజ్రాయెల్ దాడులు చేస్తుందని ప్రశ్నిస్తున్నాయి.

ఇజ్రాయెల్ ఈ శాంతి ఒప్పందానికి అంగీకరించకుంటే తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించాయి. గాజా నుంచి ఇజ్రాయెల్ దళాల్ని ఉపసంహరించేది లేదన్నారు. హమాస్ ఉగ్రవాదులు పూర్తి నిరాయుధులుగా మారేంతవరకు తమ దళాలు అక్కడే ఉంటాయన్నారు. ఇదే సమయంలో ఇరాన్‌పై కూడా భారీ దాడికి ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే ఇజ్రాయెల్ సైన్యానికి సెలవులు రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల ఇరాన్‌పై దాడికి ముందు కూడా ఇలాగే సెలవులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# కెనడాలో విజృంభిస్తున్న కార్చిచ్చు 20000 మందికి ముప్పు బ్రిటీష్ కొలంబియాలో ఎమర్జెన్సీ ప్రకటన

కెనడాలో కార్చిచ్చు విజృంభిస్తోంది. కొద్ది రోజులుగా బ్రిటీష్ కొలంబియా ప్రాంతంలో కొనసాగుతున్న కార్చిచ్చు మరింత వేగంగా విస్తరిస్తోంది. వేల ఎకరాల అడవి తగలబడిపోతోంది. దీంతో కెనడా ప్రభుత్వం బ్రిటీష్ కొలంబియాలో ఎమర్జెన్సీ ప్రకటించింది. ఈ ప్రాంతంలోని 20,000 మందిని సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలివెళ్లాలని ఆదేశించింది. బాధితుల్ని రక్షించే సహాయక చర్యల్ని కొనసాగిస్తోంది. కార్చిచ్చు వేగంగా విస్తరిస్తుండటం వల్ల బ్రిటీష్ కొలంబియాలో ఎమర్జెన్సీ ప్రకటిం చామని అధికారులు తెలిపారు. అక్కడి అధికారుల వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 100 అడుగులు (30 మీటర్లు) ఎత్తులో మంటలు ఎగసిపడుతున్నాయి. ఇవి 200 అడుగుల వరకు



కూడా చేరుకునే అవకాశం ఉంది. పైగా ఈ మంటలు కృత్రిమ వాతావరణాన్ని సృష్టించి, మెరుపులు ఏర్పడేలా కూడా చేస్తుంది. కార్చిచ్చు విస్తరిస్తుండటంతో ఇప్పటికే భారీ ఆస్తి నష్టం జరిగింది. అనేక ఇళ్లు, కార్లు, ఆస్తులు కాలి బూడిదయ్యాయి. కొన్నిచోట్ల మంటలు వేగంగా వ్యాపించడంతో చాలా మంది మధ్యలో చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం కొన్నిచోట్ల మంటలు మొదలవ్వగా, అర్ధరాత్రి వరకు భారీగా వ్యాపించాయి. శనివారం ఒక్క రోజే 9,500 హెక్టార్ల (23,500 ఎకరాలు)కు మంటలు వ్యాపించాయి. దీంతో 12,000 మంది పౌరులు ఇక్కడినుంచి తరలి వెళ్లాల్సి వచ్చింది. ముఖ్యంగా సమ్మర్‌ల్యాండ్‌లో మొదలైన కార్చిచ్చు చాలా ప్రమాదకరంగా మారింది.


గత వారం నుంచి ఇక్కడ 70 చోట్ల కార్చిచ్చు వ్యాపించింది. అంతకుముందు వాటితో కలిపి 105 చోట్ల కార్చిచ్చు కొనసాగుతోందని బ్రిటీష్ కొలంబియా అటవీ శాఖ మంత్రి రవి పర్మార్ ప్రకటించారు. ఈ ఏడాదిలో కెనడాలో అనేకచోట్ల కార్చిచ్చు వ్యాపించి, భారీ నష్టాన్ని కలిగించింది.

2026లో 4 మిలియన్ల హెక్టార్లలో కార్చిచ్చు వ్యాపించి, వినాశనం సృష్టించింది. ముఖ్యంగా ఒంటారియో, క్యూబె క్ వంటి వేడిగా, పొడిగా ఉండే ప్రదేశాల్లోని అటవీ ప్రాంతాలు తగలబడిపోయాయి. కొన్నేళ్లుగా దేశంలో కార్చిచ్చు ఘటనలు ఎక్కువగా జరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

# అరామ్‌కో చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడి

## తామే చేశామని ప్రకటించిన హౌతీలు

సౌదీ అరేబియా లోని జజాన్‌లో ఉన్న అరామ్‌కో చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడి చేసినట్లు హౌతీలుప్రకటించారు. ఈ దాడికి తామే కారణమని హౌతీ సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ యహ్యా సరీ తెలిపారు. తమ గగనతలంలో సౌదీ డ్రోన్ల చొరబాటుకు ప్రతిస్పందనగానే దాడి చేసినట్లు వెల్లడించారు. సౌదీ 'మినిస్ట్రీ ఆఫ్ ఎనర్జీ' కూడా ఆదివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగినట్లు ధ్రువీకరించింది. అయితే అగ్నిమాపకసిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొంది. ఓ వైపు అమెరికా-ఇరాన్ ఘర్షణలతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఈ దాడి ప్రపంచ




వ్యాప్తంగా ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనకు కొద్ది రోజుల ముందే పాకిస్థాన్, సౌదీ అరేబియా, తుర్కియే దేశాలు 'మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్' పై సంతకాలు చేశాయి. మూడు దేశాల్లో ఏదైనా ఒకదానిపై సాయుధ దాడి జరిగితే మూడింటిపై జరిగిన దాడిగానే పరిగణించేలా ఒప్పందంలో పేర్కొన్నారు. ప్రాంతీయ భద్రతపై ఉద్రిక్తతలు పెరుగుతున్న ప్రాధాన్యం సంతరించుకుంది.